# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నమూనా ప్రశ్నపత్రము

## ద్వితీయ భాష - తెలుగు - పార్ట్-A & B

**సమయం :** **మొత్తం మార్కులు : 100**

***Instructions :***

1. Answer the questions under **Part A** on a separate answer book.
2. Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.**

---

## Part A

**I. అవగాహన - ప్రతిస్పందన** 25మా.

1. కింది పద్యాలలో ఒకదానికి భావం రాయండి. 5 × 1 = 5మా.

అ) జీవులకును "మాతృదేవోభవ" యటంచు
శ్రుతులు, స్మృతులు పలికె శుద్ధముగను
మాతృమూర్తి మించు మఱి దైవమే లేదు
కాళికాంబ! హంస! కాళికాంబ!

ఆ) బలయుతులకు దుర్బలులకు
బలమెవ్వఁడు నీకు నాకు బ్రహ్మాదులకున్
బలమెవ్వఁడు ప్రాణులకును
బలమెవ్వం డట్టి విభుఁడు బలమసురేంద్రా!

2. కింది పేరా చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5మా.

సంజయా! పాండవులు ఉపప్లావ్యం చేరినట్లు తెలిసింది. నువ్వు రేపు బయలుదేరి వెళ్ళి వారి క్షేమ సమాచారాలు తెలుసుకు రావాలి. అక్కడకు వెళ్ళగానే ధర్మరాజును దర్శించాలి. ఆదర వచనాలతో వారి యోగక్షేమాలు నేను అడిగినట్లు చెప్పాలి.

అ) పాండవులు ఎక్కడికి చేరారు?

ఆ) పై పేరాలోని మాటలు సంజయుడికి ఎవరు చెప్పారు ?

ఇ) ఉపప్లావ్యం చేరాక సంజయుడు ఎవరిని దర్శించాలి?

ఈ) పాండవులతో ఎలా మాట్లాడమన్నాడు?

ఉ) 'దర్శించాలి' అన్న పదానికి అర్థం రాయండి?

www.sakshieducation.com

3. కింది పద్యం చదివి, సరైన సమాధానాలు గుర్తించండి. 5 × 1 = 5మా.

చేతులారంగ శివుని పూజింపడేని
నోరునొవ్వంగ హరికీర్తి నడువడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగనేటికి తల్లుల కడుపు చేటు

1. 'కడుపుచేటు' అనే మాటకు అర్థం ........................... ( )
   అ) చెడ్డ కడుపు ఆ) పుట్టుక దండగ ఇ) తల్లులకు బాధ
2. శివపూజ కవి ఎలా చేయమంటున్నాడు ...................... ( )
   అ) ఆరు చేతులతో ఆ) చేతులు నొప్పెట్టేటట్టు ఇ) చేతులతో తృప్తికల్గేటట్లు
3. దయను, సత్యాన్ని ఎట్లా తలచాలి? ( )
   అ) మనసులో ఆ) లోపల ఇ) బయట
4. నోరారా హరికీర్తిని .................................. ( )
   అ) పాడాలి ఆ) పలకాలి ఇ) అరవాలి
5. ఈ పద్యంలో లోనుగా అనగా ........................ ( )
   అ) అప్పు ఆ) లోపల ఇ) బయట

4. కింది పేరా చదివి, పట్టికలో ఇచ్చిన వాక్యాలకు సంబంధించిన పదాలతో పూరించండి.
5 × 1 = 5మా.

బడిపిల్లలకు ఉపాధ్యాయులు, తల్లదండ్రులు తెలుగు పద్యాలను నేర్పించాలి. పద్యాలు నేర్చుకుంటే పిల్లలు బుద్ధిమంతులవుతారు. బంగారు భవిష్యత్తును సృష్టించుకోవడానికి అవి దోహదపడ్తాయి. జ్ఞాపకశక్తిని, సృజనాత్మకతను, భాషానైపుణ్యాన్ని పెంచే శక్తి పద్యానికున్నది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, చదువుపట్ల ఆసక్తిని పెంచే పద్యం విద్యార్థుల పాలిట కల్పతరువు వంటిది. పిల్లలు గొప్పవాళ్ళు కావాలని కోరుకోవడంలో తప్పులేదు కాని, అంతకుమించి బుద్ధిమంతులు కావాలని ఆశించడం ఆరోగ్యదాయకం. మన సాహిత్యంలో ఆణిముత్యాల వంటి పద్యాలకు కొదవలేదు.

www.sakshieducation.com

| వ.సం. | వాక్యాలు | సంబంధించిన పదాలు |
|---|---|---|
| 1. | పద్యాలు నేర్చుకుంటే పిల్లలు | 1. ......................... |
| 2. | విద్యార్థుల పాలిటి కల్పతరువు | 2. ......................... |
| 3. | మన సాహిత్యంలో ఇటువంటి పద్యాలకు కొదువలేదు | 3. ......................... |
| 4. | పిల్లలు బుద్ధిమంతులు కావాలని ఆశించడం | 4. ......................... |
| 5. | బడిపిల్లలకు తెలుగు పద్యాలను నేర్పించాల్సినవారు | 5. ......................... |

5. కింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి.

అ) యుక్తవయస్సు రాగానే గౌతమునికి యశోధరతో పెళ్ళయింది.

ఆ) రాణి మహామాయాదేవి గర్భం ధరించింది.

ఇ) సిద్ధార్థుడు దినదిన ప్రవర్ధమానుడై మహామేధావి అయినాడు.

ఈ) సిద్ధార్థుడు తన పినతల్లి మహాప్రజాపతి పెంపకంలో పెరిగాడు.

ఉ) బాధలు, దుఃఖాల పరిష్కారాలు అన్వేషిస్తూ రేయింబవళ్ళు సిద్ధార్థుడు గడిపేవాడు.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** 45మా.

అ. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.

5×3 = 15మా.

1. పరహితునకు ఎదురులేదని ఎందుకన్నారు?
2. "తల్లి దైవంతో సమానం" అంటారు. ఎందుకు?
3. రాయబారం అంటే ఏమిటి? రాయబారికి ఉండాల్సిన లక్షణాలేంటి?
4. క్రయపత్రం అంటే ఏమిటి? ఏ సందర్భంలో దీనిని ఉపయోగిస్తారు?
5. "షహనాయ్" వాయిద్య పరికరం గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

ఆ. కింది ప్రశ్నలకు ఏడు లేదా ఎనిమిది వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 6 = 18

1. 'అతిథి దేవోభవ' – దీనిని సమర్థిస్తూ రాయండి.

(లేదా)

'మనిషీ మనిషీ' కవిత సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

2. మూగజీవాలమీద ఎందుకు ప్రేమ చూపించాలి?

(లేదా)

జానపద నృత్య సంగీతాలు ఎందుకు గొప్పవి?

3. తానాషా, రామలక్ష్మణుల సంభాషణ ద్వారా మీరేం గ్రహించారు?

(లేదా)

ఎం.ఎస్. సుబ్బులక్ష్మి చేసిన 'సంగీత సేవ'ను వివరించండి.

ఇ) కింది ప్రశ్నలలో రెండింటికి సమాధానాలు రాయండి. 2 × 6 = 12 మా.

1. చదువులో వెనుకబడిన మిత్రుని చదువులో ప్రోత్సహిస్తూ లేఖ రాయండి.

2. సంజయ రాయభార ఘట్టాన్ని "సంభాషణల రూపం"లో రాయండి.

3. వరకట్నం వద్దని చెబుతూ "కరపత్రం" తయారుచేయండి.

## ద్వితీయభాష – తెలుగు

### Part B

**I. భాషాంశాలు** 30 మా.

అ) కింది వానిలో గీత గీసిన పదానికి సమానార్థక పదాన్ని గుర్తించండి. 5 × 1 = 5 మా.

1. పర <u>హితం</u> కోరేవాడే మహాత్ముడు. ( )

ఎ) సహాయం బి) మేలు సి) కీడు

2. ప్రాణులను హింసించుట మహా<u>దురితం</u> ( )

ఎ) పుణ్యం బి) సంతోషం సి) పాపం

3. విద్యార్థులు పాఠాలను <u>ఆకళింపు</u> చేసుకోవాలి. ( )

ఎ) అవగాహన బి) అపార్థం సి) మననం



www.sakshieducation.com

4. సచిన్‌కు క్రికెట్‌లో కౌశలం ఎక్కువ. ( )

ఎ) వేగం బి) నేర్పరితనం సి) కీర్తి

5. అందరికీ ఫణి ని చూస్తే భయం ( )

ఎ) తేలు బి) పులి సి) పాము

ఆ) కింది వాక్యాలలో ఒకే అర్థం కలిగిన పదాలను గుర్తించి రాయండి. 2 × 1 = 2మా.

1. పల్లెలు ప్రకృతి అందాలకు పట్టుకొమ్మలు అనేది నేడు గ్రామాల్లో కనిపించడంలేదు.

జ. ..............................., ...............................

2. చెట్ల మీద ఆడుకునే వానరాలను మరికొన్ని మర్కటాలు తరుముతున్నాయి.

జ. ..............................., ...............................

ఇ) కింది వాక్యాలలో ప్రకృతి – వికృతులను గుర్తించి రాయండి. 2 × 1 = 2మా.

1. 'అమ్మా బిచ్చం' అని భిక్షగాడు అడిగాడు.

జ. ..............................., ...............................

2. వృద్ధుల ఆశ్రమంలో పెద్దలుంటారు.

జ. ..............................., ...............................

ఈ) కింది వాక్యాలలో ఏవైనా మూడింటికి సొంతవాక్యాలు రాయండి. 3 × 1 = 3మా.

1. జయాపజయాలు : ...............................................................

2. ఆభరణాలు : ...............................................................

3. ఆటపట్టు : ...............................................................

4. చొచ్చుకొనిపోవు : ...............................................................

5. అపకీర్తి : ...............................................................

ఉ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలయొక్క వ్యతిరేక పదాలతో సొంతవాక్యాలు రాయండి.

3×1 = 3

1. అపజయం వచ్చిందని కృంగిపోకూడదు.

జ. ...............................................................



www.sakshieducation.com

2. <u>నిజం</u> నిప్పులాంటిది

జ. ............................................................................

3. నరేష్ <u>స్థిమితంగా</u> కూర్చున్నాడు.

జ. ............................................................................

ఊ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అడిగిన విధంగా జవాబులు రాయండి. 5 × 1 = 5

1. <u>ఆమె</u> కు పువ్వులంటే చాలా ఇష్టం (ఏ భాషాభాగం)

జ. ............................................................................

2. నేను కలం<u>తో</u> రాస్తున్నాను. (ఏ విభక్తి)

జ. ............................................................................

3. శ్రీను రోజూ <u>దేవాలయా</u>నికి వెళతాడు. (ఏ సంధి)

జ. ............................................................................

4. సెరినా, వీనస్‌లు <u>అక్కచెల్లెళ్ళు</u> (ఏ సమాసం)

జ. ............................................................................

5. <u>మేము</u> మొన్న అరకులోయకు వెళ్ళాము. (ఏ పురుష)

జ. ............................................................................

ఋ) కింది వాటిని జతపరచండి. 5 × 1 = 5మా

| | | | |
|---|---|---|---|
| 1. నేను పాట పాడగలను | (  ) | అ) | కర్మణి వాక్యం |
| 2. సుశీల భోజనం చేసి నిద్రపోయింది | (  ) | ఆ) | నిషేధార్థక వాక్యం |
| 3. వ్యాసునిచే భారతం రాయబడింది | (  ) | ఇ) | అనుమత్యర్థక వాక్యం |
| 4. చెడుపనులు చేయవద్దు | (  ) | ఈ) | సామర్థ్యార్థక వాక్యం |
| 5. మీరు లోపలికి రావచ్చు | (  ) | ఉ) | సంశ్లిష్ట వాక్యం |


www.sakshieducation.com

ఋ) కింది పాదాల్లో అలంకారాన్ని గుర్తించండి. 1మా.

బుడి బుడి నడకల పిల్లలం
చిట్టి పొట్టి మాటల జల్లులం
కల్మషమెరుగని మల్లెలం
ఆనందపు హరి విల్లులం

1) అంత్యప్రాస 2) ఆదిప్రాస 3) లాటానుప్రాస

ఎ. అమ్మా! అమ్మమ్మ, మమ్ము రమ్మంది – దీనిలో ఏ అలంకారం ఉంది. 1మా.

ఏ. కింది పదాలకు గురు లఘువులు గుర్తించి అవి ఏ గణాలో రాయండి. 2మా.

రావయ్యా ఇప్పుడు వెంటనే ఊరికి

ఐ. కింది పద్యంలో ప్రాసాక్షరాలను గుర్తించండి. 1మా.

కొంకని వాడె దాత మిముగొల్చి భజించిన వాడెపోనిరా
తంక మనస్కుడెన్నగను దాశరథీ కరుణాపయోనిధీ



www.sakshieducation.com